



**అన్నదాతకు అండగా..** | సూర్యాపేట పట్టణంలోని వాణిజ్య భవన్ సెంటర్‌లో చేపట్టిన రైతు ధర్నాలో మాట్లాడుతున్న మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి



**ఎండిన పంటల పాపం కాంగ్రెస్‌దే!** | సిరిసిల్లలో శనివారం కేటీఆర్ చేపట్టిన రైతు దీక్ష కార్యక్రమంలో మాట్లాడుతున్న రైతు రాములు

• **రైతుకు న్యాయం జరిగేదాకా పోరాటం**



రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో నిర్వహించిన నిరసనలో ప్రసంగిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితారెడ్డి. చిత్రంలో ఎమ్మెల్యే కాలె యాదయ్య తదితరులు. (ఇన్‌సెట్) విద్యుత్ కోతతో మైక్ పనిచేయకపోవడంతో కరెంటు అధికారులకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకుంటున్న సబిత.



**ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువే!** | జనగామ జిల్లా పాలకుర్తిలో శనివారం నిర్వహించిన రైతు భరోసా దీక్ష కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు




**పిడికిలెత్తి కొట్లాడుదాం** | రైతు దీక్షలో పాల్గొన్న బీఆర్‌ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, బీఆర్‌ఎస్ నాయకులు కార్యకర్తలు, రైతులు

# కాంగ్రెస్‌ది కడుపుమంట

**బీఆర్‌ఎస్ అధినేతకు మంచి పేరు వస్తుందనే కాళేశ్వరంపై కుట్ర**

- నీళ్లున్నా కేసీఆర్‌ను బద్నాం చేయాలన్నది కాంగ్రెస్ పన్నాగం
- తెలంగాణ గొంతును సమాధి చేయాలని బీజేపీ, కాంగ్రెస్ యత్నం
- బీఆర్‌ఎస్ పార్టీయే లేకుండా చేయాలని రెండు పార్టీల కుట్రలు
- రైతు దీక్షలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 6 (నమస్తే తెలంగాణ): కాళేశ్వరంలో రెండు పిల్లర్లు రిపేర్ చేసి నీళ్లు ఇచ్చి ఉంటే ఈ రోజు ఇంతటి దారుణ పరిస్థితులు ఉండేవి కావని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నీళ్లున్నా కేసీఆర్‌ను బదనాం చేసేందుకు కాంగ్రెస్ కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. 'మూడు వందల పిల్లర్లలో రెండు పిల్లర్ల వద్ద ఇసుక కదిలి వంగితే, దాన్ని పట్టుకొని కాంగ్రెసోళ్లు దుష్ప్రచారం చేస్తున్నారు. గోదావరి నీళ్లను పైకి తీసుకొస్తే కాళేశ్వరం నడుస్తుందన్న విషయం ప్రజలకు తెలిసి, కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందన్న కారణంతో నీళ్లు విడుదల చేయలేదు. పంటలు ఎండి, కడుపు మండి కేసీఆర్‌ను తిట్టాలన్నది వీళ్ల కుట్ర. పంటలు ఎండితే ధాన్యం కొనే, బోనస్ ఇచ్చే అవసరం ఉండదన్నదే ఈ ప్రభుత్వ ప్లాన్' అని వెల్లడించారు. రైతులు చచ్చినా ఫర్వాలేదని, రాజకీయమే ముఖ్యమని కక్ష కట్టి కాళేశ్వరం కొట్టుకుపోయిందని ప్రచారం చేశారని ధ్వజమెత్తారు. బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో శనివారం సిరిసిల్లలోని తెలంగాణభవన్ వద్ద రైతులకు మద్దతుగా చేపట్టిన రైతు దీక్షలో ప్రసంగించారు. 'కేసీఆర్ కాలు బయటపెట్టగానే కొట్టుకు పోయిందనుకున్న కాళేశ్వరంలోని గాయత్రి పంపుహౌజ్, నంది పంపుహౌజ్ ఎలా ప్రారంభమయ్యాయి? చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ కొట్లాడితే ఆయను తీసుకెళ్లి జైల్లో పెట్టి, నీళ్లు మాత్రం సాయంత్రం ఇచ్చారు. మల్లన్నసాగర్‌లో నీళ్లు విడుస్తారా? లేదా? సాయంత్రం మేమే వెళ్లి గేట్లు ఎత్తాల్నా? అని హరీశ్‌రావు అడిగితే వెంటనే గేట్లు ఎత్తి నీళ్లు విడిచారు. దీని మతలబు ఏమిటి? నీళ్లుండీ, పంపులు నడిపే అవకాశం ఉండీ కావాలని ఎండపెట్టినోడు ఎవడు? కాంగ్రెసోడే' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీహార్‌లో బ్రిడ్జి కడుతుంటే కింద ఇసుక కదిలి కూలిపోయిందని, మోదీ రాష్ట్రం గుజరాత్‌లో మార్బీ బ్రిడ్జి కూలిపోతే 190 మంది చనిపోయారని గుర్తుచేశారు.



సూర్యాపేటలో రైతు దీక్షలో వరి కంకులతో నిరసన తెలుపుతున్న రైతు

## బీఆర్‌ఎస్‌ను ఖతం చేయాలన్న కుట్ర

ఇది కాలం తెచ్చిన కరువా? కాంగ్రెస్ తెచ్చిన కరువా? అన్నది ప్రజలు ఆలోచించాలని కేటీఆర్ కోరారు. వ్యవస్థనంతా మేడిగడ్డ వద్దే పెట్టి, సీఎం అక్కడి నుంచే పనిచేసి రెండు నెలలు కష్టపడితే బ్రహ్మాండంగా 50 టీఎంసీల నీళ్లతో ఒక్క ఎకరం పంట కూడా ఎండకుండా సౌలత్ ఉంటుండేనని చెప్పారు. 'వాళ్ల ఉద్దేశం అంతా కేసీఆర్ బదనాం కావాలె. బీఆర్‌ఎస్ ఖతం కావాలె. రాజకీయంగా వీడిని గుంజాలె, వాడిని గుంజాలె. ఏదోరకంగా ఆగం చేసి రాజకీయంగా మనుగడ సాధించాలన్న ఆలోచనే తప్ప అభివృద్ధి మీద ధ్యాసలేదు. నిరుడు సాధారణ వర్షపాతం కన్నా 14 శాతం ఎక్కువ వర్షాలు పడ్డాయి' అని వివరించారు. పదేండ్ల బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో చెరువులు నిండాయని, ఖజానా నిండుగానే ఉన్నదని, సుభిక్షంగా వారి చేతిలోపెడితే 4 నెలల్లోనే రాష్ట్రాన్ని ఏ గతి చేశారో చూడాలని అన్నారు. రాష్ట్రానికి ఆదాయం ఎలా తేవాలి? పెట్టుబడులు ఎలా తేవాలి? వచ్చిన పైసలు ఎలా సద్వినియోగం చేయాలి? ఉద్యోగుల కల్పన ఎలా చేయాలి? ఏ రకంగా ముందుకు పోవాలన్న ఆలోచన చేయాలని సీఎం రేవంత్‌కు చురకలు అంటించారు. 'నాలుగు నెలలు కూడా కాకముందే విమర్శలు చేయటం ఏమిటి? అని అడగొచ్చు. అది వాజీబే అయినా, నువ్వే( సీఎం రేవంత్) అన్నవ్ కదా! నువ్వే నరికినవు కదా! వందరోజుల్లో రుణమాఫీ చేస్తానని. రైతుభరోసా ఇస్తానని. ఎవడు చెప్పమన్నడు నిన్ను? చెప్పినవు కాబట్టే అడుగుతున్నాం' అని స్పష్టం చేశారు. రైతుదీక్ష చేసినట్టే సిరిసిల్ల, పోచంపల్లి, గద్వాలలో నేతన్నలున్న చోట్ల దీక్షలు చేస్తామని తెలిపా రు. ఇది ఆరంభం మాత్రమేనని, ముమ్మందు ధర్నాలు, రాస్తారోకోలు చేపడతామని హెచ్చరించారు.

## సీఎం గుంపుమేస్త్రీ.. ప్రధాని తాపీమేస్త్రీ

'రాష్ట్ర ముఖ్యమంత్రి గుంపు మేస్త్రీ.. ప్రధాన మంత్రి తాపీ మేస్త్రీ.. ఇద్దరూ కలిసి తెలంగాణ గొంతుకు సమాధి కట్టాలని, బీఆర్‌ఎస్‌ను ఖతం చెయ్యాలని చూస్తున్నరు. ప్రజలు, రైతుల తరపున కొట్లాడి వారి కుట్రలను తిప్పికొట్టాలి' అని పార్టీ నాయకులు, కార్యకర్తలకు కేటీఆర్ పిలుపునిచ్చారు. రైతులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలు తెచ్చింది బీజేపీ ప్రభుత్వం కాదా? అని ప్రశ్నించారు. రైతులను జీపులతో తొక్కి చంపింది ఆ పార్టీయేనని మండిపడ్డారు. ఏడు పదుల వయసులోనూ 5 జిల్లాలకు పోయి తానున్నానంటూ కేసీఆర్ రైతులకు భరోసా కల్పిస్తుంటే.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాత్రం ఐపీఎల్ మ్యాచ్‌లకు తిరుగుతున్నారని దుయ్యబట్టారు. దీక్షలో నాఫ్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణాధ్యాక్షుడు జిందం చక్రపాణి, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, పార్టీ నాయకుడు గూడూరి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

• **పంట నష్టపరిహారం ఇవ్వాల్సిందే..**



మహబూబ్‌నగర్‌లో రైతు దీక్షలో పాల్గొన్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు

• **కాంగ్రెస్ నిర్వాకం.. ఎండిన పంటే సాక్ష్యం**



సిద్దిపేట రైతు దీక్షలో ఎండిపోయిన వరి కంకులను చూపిస్తున్న బీఆర్‌ఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు, బీఆర్‌ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి,మెదక్ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి పి.వెంకట్రామిరెడ్డి

• **రైతన్నకు బీఆర్‌ఎస్ భరోసా**



ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గంలో జరిగిన రైతుదీక్ష కార్యక్రమంలో మాట్లాడుతున్న ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు, చిత్రంలో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర

• **కాంగ్రెస్ 420 ..**



కామారెడ్డి జిల్లా బాన్సువాడలో నిర్వహించిన రైతుదీక్షలో మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి

• **రైతుకు న్యాయం చేయాలి..**




మంచిర్యాల దీక్షలు నినాదాలు చేస్తున్న మాజీ విప్ బాల్క సుమన్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు

• **వరికి 500 బోనస్ ఎప్పుడిస్తరు?**




నిజామాబాద్ జిల్లా వేల్పూర్ ఎక్స్ రోడ్‌లో నిర్వహించిన రైతు మద్దతు దీక్షలో మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి



**రూ.2 లక్షల రుణమాఫీ ఏమాయె?**

నిజామాబాద్ అర్బన్‌లో రైతు దీక్షలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ లోక్‌సభ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్



**నిగ్గదీసి అడుగుదాం** | జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలో రైతు దీక్షలో పాల్గొని మాట్లాడుతున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

# పంటనష్టం 25 వేలు ఇవ్వాలి

**ధాన్యానికి 500 బోనస్ ఇవ్వాలి • రాష్ట్రవ్యాప్తంగా బీఆర్‌ఎస్ దీక్షలు**

న్యూస్‌నెట్‌వర్క్, ఏప్రిల్ 6 (నమస్తేతెలంగాణ): తెలంగాణ వ్యాప్తంగా పంటలు నష్టపోయిన అన్నదాతలను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ.. బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు పార్టీ శ్రేణులు శనివారం రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో రైతు దీక్షలను చేపట్టాయి. ఎండిన పంటలకు ఎకరాకు రూ.25 వేల చొప్పున పరిహారం చెల్లించాలని, ఎన్నికల హామీ మేరకు మద్దతు ధరతో వడ్లను కొనుగోలుతోపాటు 500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశాయి. కామారెడ్డి జిల్లా బాన్సువాడలో మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి, సూర్యాపేటలో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, నిజామాబాద్‌లో బీఆర్‌ఎస్ లోక్‌సభ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, కరీంనగర్‌లో మాజీ మంత్రి గంగుల కమలాకర్, బీఆర్‌ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్, ఆదిలాబాద్‌లో మాజీ మంత్రి జోగు రామన్న, చెన్నూర్‌లో మాజీ మంత్రి, పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, మాజీ విప్ బాల్క సుమన్, నిర్మల్‌లో ఆదిలాబాద్ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు, నిజామాబాద్ జిల్లా వేల్పూర్ ఎక్స్‌రోడ్‌లో మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఎంపీలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బీఆర్‌ఎస్ అధ్యక్షుడు తాతా మధుసూదన్, మహబూబ్‌నగర్‌లో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, జనగామ జిల్లా పాలకుర్తిలోని రాజీవ్ చౌరస్తాలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురులో మాజీ మంత్రి స త్యవతి రాథోడ్, జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, వరంగల్ జిల్లా వర్ధన్నపేటలో మాజీ చీఫ్ విప్ దా స్యం వినయ్ భాస్కర్, వరంగల్ జిల్లా నర్సంపేటలో మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి మా లోత్ కవిత, సిద్దిపేటలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, మెదక్ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి పీ వెంకట్రామిరెడ్డి నేతృత్వంలో దీక్షలు నిర్వహించారు.



మంచిర్యాల జిల్లా చెన్నూర్‌లో పోలీసులు తొలగించిన బీఆర్‌ఎస్ దీక్ష టెంట్